


2లో

# ఆర్ ఓ శ్రీలేఖ పై వేటు

- అల్లర్లపై సరిగా స్పందించకని పోవడమే

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 31 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 133

# పొదిలి పై భారీ ఆశలు పెట్టుకున్న వైయస్సార్ కాంగ్రెస్

## - 3 నుంచి 5 వేల మెజారిటీ వస్తుంది అని అంచనా







(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం నియోజకవర్గంలో ఓటింగ్ సరళి పై ఇప్పటికీ నాయకులు మల్ల గులాలు పడుతూనే ఉన్నారు. ఏ మండలంలో ఏ పార్టీకి మెజార్టీ వస్తుంది? ఏఏ గ్రామాల్లో ఏ పార్టీ ఇబ్బంది పడింది? ఇలా అనేక కోణాల్లో ఇరు పార్టీల నాయకులు లెక్కలమీద లెక్కలు కడుతూనే ఉన్నారు. నియోజకవర్గంలోని పొదిలి పట్టణము, పొదిలి మండలం మొత్తం మీద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీగానే ఆశలు పెట్టుకుంది. ఈ మండలంలో దాదాపు 5వేల వరకు మెజార్టీ రావచ్చని లెక్కలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉండడం విశేషం.ఇక టిడిపి మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావొచ్చోమో కానీ, అంత మెజారిటీ ఉండదని వాదిస్తుంది. 3,000 కు మాత్రం మెజార్టీ తగ్గదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తం మీద పొదిలి పట్టణం, మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ అంచనాలతో ఉండడం గమనించాల్సిన విషయం. పొదిలి పట్టణంలో వైశ్య సామాజిక వర్గం, ముస్లిం సామాజిక వర్గం, రెడ్డి, బలిజ తదితర ప్రధానమైన సామాజిక వర్గాల ఓట్లు అధికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పోలైనట్లు జనం భావిస్తున్నారు. అలానే గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గట్టి పట్టు మీద ఉందనేది ఒక లెక్క.అయితే రెడ్డి సామాజిక వర్గం ఎంతవరకు వైసీపీకి అండగా ఉంది, అభ్యర్థికి ప్రాధాన్యత ఇచ్చి తమ సామాజిక వర్గానికి చెందిన కందుల కు

2లో

# కౌంటింగ్ సెంటర్ లో గొడవలు చేస్తే జైలు కే

- సీఈఓ ఎంకే మీనా




అగ్ని న్యూస్, మచిలీపట్నం : ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల్లో ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే అరెస్టు చేసి జైలుకు పంపడం ఖాయమని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు.

2లో

# విధులకు హాజరవని సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు


సమయ పాలన పాటించని
సచివాలయం సిబ్బంది

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ఏబీఎం పాలెం 3,4 వ వార్డు సచివాలయం లో సాయంత్రం 4.35 నిమిషాలకు ఇద్దరు ఉద్యోగులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ లను నిర్వహించాల్సి ఉంది. కానీ ఉద్యోగులు మాత్రం అందుబాటు లో ఉండటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండంతస్తుల మేడ ఎక్కి పైకి వస్తే ఇక్కడ మాత్రం ఉద్యోగులు లేక సమస్య పరిష్కారం కాక వెనుతిరగాల్సి వస్తుందని అధికారులు స్పందించి పర్యవేక్షించి సచివాలయాలను గాడిలో పెట్టాల్సి ఉంది. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ వచ్చేలా చూడాల్సి ఉంది.

అగ్ని న్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డు సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకుండా విధులపట్ల అలసత్వం వహించారని వివిధ పత్రికలలో గురువారం వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ విషయంపై సచివాలయ సిబ్బందికి ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు షోకాజ్ నోటీసు జారీ చేసి నోటీసులు అందుకున్న సచివాలయ సిబ్బంది 24 గంటల్లోపు లిఖితపూర్వకమైన వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సంజాయిషీ ఇవ్వని సచివాలయ సిబ్బందిపై సీసీఏ రూల్స్ ప్రకారం శాఖ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనంతరం వారి వివరణను ఉన్నతాధికారులకు నివేదిక ద్వారా పంపించడం జరుగుతుందని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు.

అగ్ని ఎఫెక్ట్

# ఆర్ ఓ శ్రీలేఖ పై వేటు

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డాక్టర్ శ్రీలేఖను తొలగిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి మీనా కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 13న జరిగిన పోలింగ్ లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఘర్షణలు జరిగిన సమయంలో, సకాలంలో స్పందించకపోవడంతో ఎన్నికల కమిషన్ వేటు వేసినట్లు తెలుస్తోంది.కాగా గురువారం నియోజకవర్గంకు కొత్త ఆర్ఓ ను కలెక్టర్ నియమించనున్నట్లు సమాచారం.

# కౌంటింగ్ సెంటర్ లో గొడవలు చేస్తే జైలు కే

**మొదటి పేజీ తరువాయి**

వైసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎన్నికల సంఘంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ఘాటుగా స్పందించారు. గురువారం మచిలీపట్నం లోని ఓ కౌంటింగ్ సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో సీఈఓ ఎంకే మీనా మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్ రోజులోపల హాల్లో ఎవరైనా అల్లర్లు చేయాలని చూస్తే వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపుతామని హెచ్చరికలు జారీ చేశారు..అభ్యర్థి, ఏజెంట్‌లలో ఎవరైనా కౌంటింగ్ సెంటర్లో గొడవ చేయాలని, అడ్డుకోవాలని చూస్తే వారిని వెంటనే అక్కడి నుంచి బయటకు పంపిస్తామని వార్నింగ్ ఇచ్చారు.కౌంటింగ్ ఏరియా చుట్టూ ఎలాంటి ఊరేగింపులు చేయడానికి వీలులేదని తేల్చిచెప్పారు. ఆరోజు మద్యం షాపులు కూడా పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ సెంటర్ల భద్రత కోసం మూడంచెల వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు సీఈఓ ఎంకే మీనా తెలిపారు..

# పొదిలి పై భారీ ఆశలు పెట్టుకున్న వైయస్సార్ కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి**

అండగా ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం మా మండలం లో పార్టీకే ప్రాధాన్యత ఇచ్చారు అని నొక్కి వక్కాణిస్తుండడం పరిగణనలోకి తీసుకోవాలి. మొత్తం మీద ముస్లిం, వైశ్య, రెడ్డి, బలిజ సామాజిక వర్గాల ఓట్లు అధికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి పడ్డాయి అనేది అందరి మాట. అందుకే ఈ మండలంలో మూడు వేల పైన ఐదువేల వరకు వైసిపి మెజార్టీ సాధిస్తుందని పలువురు నాయకులు విశ్లేషిస్తున్నారు. కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో తమకు సానుకూల వాతావరణం ఉందని చెప్పుకుంటున్న టిడిపి నాయకులు ,పొదిలి మండలంలో మాత్రం ఆ మాట అనలేక పోతుండడం గమనార్హం. అందుకే ఇక్కడ మంచి మెజార్టీతో వైసిపి ఉంటుందని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు లెక్కలు కడుతున్నారు.జూన్ 4వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కానీ పొదిలి ఓటర్లు తీర్పు ఎలా ఇచ్చారు అనే విషయం తేటతెల్లం అవుతుంది.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం



# తాగి తన్నుకున్న పోలీసులు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తాగిన మైకంలో విధులు మరిచి ఇరువురు పోలీసులుతన్నుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ బాక్సుల వద్ద విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్లు తమవిధులను మరిచారు.బుధవారం రాత్రి పూటుగా మద్యం సేవించి ఆ మత్తులో వాగ్వాదానికి దిగి కొట్టుకున్న సంఘటన వై. పాలెం లోని అర్ఓ కార్యాలయం వద్ద జరిగింది. సమాచారం అందుకున్న ఉన్నతాధికారి అక్కడికి చేరుకుని పరిశీలించి మద్యం పరీక్ష నిర్వహించి తాగినట్లు గుర్తించి విధులనుంచి తొలగించారు.



# అధ్వాన్నంగా భగత్ సింగ్ కాలనీ

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. కాలనీ లోని రామాలయం బజార్ లో పైప్ లైన్ పగిలి పోయి గత నెల రోజులుగా నీరు రోడ్ పై నిలిచింది.దీంతో ఆ ప్రాంతం బురదమయం అయింది. అధికారులు పట్టించుకోక పోవడంతో కాలనీ ప్రజలు దుర్వాసనతో అల్లాడి పోతున్నారు. మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

# పకడ్బందీగా 10 సప్లిమెంటరీ పరీక్షలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) లో ఏర్పాటుచేసిన 10.వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో భాగంగా పరీక్ష కేంద్రాన్ని గిద్దలూరు చీఫ్ నాగభూషణ్ రెడ్డి తనిఖీ చేశారు. గురువారము సైన్స్ పరీక్షకు విద్యార్థులను వెలుపలనే క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్లోకి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లు సమర్థవంతంగా విధి నిర్వహణ చేస్తున్నరన్నారు. పరీక్ష కేంద్రం బయట పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. సెంటర్ నందు రిజిస్టర్ల మెయింటెనెన్స్ సక్రమంగా నిర్వహిస్తున్నామని చీఫ్ నాగభూషణం రెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బాల గురవయ్య తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో 14 వ రోజు గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు.వేసవి శిబిరంలో భాగంగా కథలు చెప్పడం, చదవడం,రాయడం , డాన్స్ లు, స్పోకెన్ ఇంగ్లీష్, వైకుంఠ పాళీ,చెస్, గోలి ఆటలు ఆడారు.రిటైర్డు టీచర్ వి. పోలి రెడ్డి సైన్స్ గురించి వివరించగా, ఫ్యాకల్టీ బి రామిరెడ్డి లు పాల్గొన్నారు.

# పుస్తకాలు చదవడం వల్ల మానసిక వికాసం



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో 14వ రోజు వేసవి విజ్ఞాన శిబిరంను జి వి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించడం,పుస్తకములు చదివించడం, పుస్తక సమీక్ష చేయించడం, చదరంగం నేర్పించడం, బ్రైన్ గేమ్స్ ఆడించటం జరిగినది.ఈ కార్యక్రమానికి సాధనా డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు యం.శేషకుమార్, విద్యార్థులకు గణితంలో త్రికోణమితి ద్వార ఎత్తును ఎలా కొలవటం దాని యొక్క ప్రాముఖ్యత తెలియచేయుట, పాటలు పాడుట నేర్పించారు.ఈ కార్యక్రమంలో కొల్లి విజయలక్ష్మి విద్యార్థులచే ఆటలు ఆడించుట జరిగినది.ఈ కార్యక్రమంలో ఒ.రవిశేఖర్ రెడ్డి విద్యార్థులకుచదరంగం నేర్పించారు.పుస్తకాలు చదవడం వల్ల మానసిక వికాసం సాధ్యం అవుతుంది అని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# ఎస్ జి ఐ టి లో ఘనంగా జాబ్ అచీవర్స్ డే



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ జి ఐ టి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జాబ్ అచీవర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం 2023-24 వివిధ కంపెనీలద్వారా ఎంపికైన డిప్లొమా ఈసిఈ, ఈఈఈ, మెకానిక్, సివిల్ విభాగానికి ఎస్ జి ఐ టి కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులకు జాబ్ ఆఫర్ లెటర్స్ అందించారు.ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై తగిన సూచనలు అందించారు. ప్రిన్సిపాల్ డా. సి హెచ్ రాజబాబు మాట్లడుతూ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ చేసిన వారిలో 50 మంది డిప్లొమా స్టూడెంట్స్ కు ఉద్యోగాలు వచ్చాయని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా సి హెచ్ రాజబాబు, డీన్ అకడమిక్స్ డా. మస్థానయ్య ,ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రో.డి కుమార్,వివిధ విభాగాధి పతులు 3వసంవత్సరం డిప్లొమా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు
.

# కౌంటింగ్ సమయంలో అల్లర్లు వద్దు - ఎస్ఐ మాధవ్




అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కౌంటింగ్ సందర్భంగా జూన్ 4వ తారీఖున మండలం లోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండవద్దని ఎస్ఐ మాధవ్ సూచించారు. బాణ సంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించామని తెలిపారు. కొనకనమిట్ల పరిసర గ్రామప్రజలు పోలీస్ వారి సూచనను గమనించి పోలీస్ వారికి సహకరించాలని జూన్ 4వ తేదీ నాడు పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సైఈ సందర్భంగా హెచ్చరించారు.

... Enter to Learn ... ... Leave to Serve ...
AKVK JUNIOR, DEGREE & P.G. COLLEGE
PRIVATE UNAIDED COLLEGE
బస్సు సౌకర్యం కలదు
హాస్టల్ వసతి కలదు
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ADMISSIONS OPEN
ANU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్ కలదు
For More Details: Near RTC Bus Stand, Anjaiah Road, Ongole
CELL : 833104 1187, 833104 1188, 833104 1189

# గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

**- ఓట్ల లెక్కింపు పరిస్థితులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం**



అగ్ని న్యూస్,బేస్తవారిపేట: మండలంలోని జేబికె పురం గ్రామంలో గురువారం కంభం సర్కిల్ సీఐ రామకోటయ్య,ఎస్సై నరసింహారావు స్థానిక గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్లు లెక్కింపు సందర్భంగా ప్రజలు గొడవలు పడకుండా పోలీసులకు సహకరించాలని సీఐ రామకోటయ్య విజ్ఞప్తి చేశారు. ఫలితాలు ఏ విధంగా ఉన్నా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని సిఐ రామకోటయ్య ప్రజలను కోరారు. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామాల్లో 144 సెక్షన్ అమలు

**- ఎస్ఐ సైదులు**




అగ్ని న్యూస్,పెద్దారవీడు: సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా జూన్ 4వ తారీఖున పెద్దారవీడు మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉన్నది కావున ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు జల్లుకోవడం నేరం అని ఎస్ఐ సైదులు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడం మైనదని, పెద్దారవీడు పరిసర గ్రామ ప్రజలు పోలీస్ వారి సూచనను గమనించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. అలా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అవాంఛనీయ సంఘటనలపై ఉక్కుపాదం - శిక్షణ డీఎస్పీ హైమావతి




అగ్ని న్యూస్,మార్కాపురం: జూన్ 4న జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని శిక్షణ డీఎస్పీ హైమవతి పోలీసు సిబ్బంది కి సూచించారు. కౌంటింగ్ సమయంలో గొడవలు జరగకుండా ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె మార్కాపురం సబ్ డివిజన్ ఆఫీసు లో పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో 51సీసీ కెమెరాలు తో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు, ఆధునిక టెక్నాలజీతో పనిచేసే డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమస్యాత్మక ప్రాంతాలలో పికెట్లను ఏర్పాటు చేయడంతో పాటుగా, మొత్తం 3 రూట్ మొబైల్ తో తిరుగుతూ ఏదైనా ప్రాంతంలో సమస్య ఉంటే నిమిషాల్లో ఆ ప్రాంతానికి చేరే విధంగా తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో 144 సి ఆర్ పి సి, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలందరూ కౌంటింగ్ తర్వాత వెలువడే ఫలితాలనుబట్టి సమన్వయం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. విజయోత్సవ ర్యాలీలు. జరపటం గానీ, పార్టీ జెండాలతో గ్రామాల్లో ర్యాలీగా వెళ్లడం గాని, బాణసంచా కాల్చడం గాని గుంపులుగా ఉండి రంగులు చల్లుకోవడం గాని ఎట్టి పరిస్థితులలో అనుమతించమని తెలిపారు. సమావేశంలో మార్కాపురం డీఎస్పీ బాల సుందరరావు,సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.




# గొడవలు చేస్తే జైలుకే

**- ఎస్ఐ పులి రాజేష్**

అగ్ని న్యూస్,కంభం: ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అరెస్టు చేసి జైలుకు పంపుతామని కంభం ఎస్సై పులి రాజేష్ హెచ్చరించారు ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కంభం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు ఫలితాలు అనంతరం ప్రజలు శాంతియుతంగా ఉండాలని సంబరాలు చేసుకోవడం ర్యాలీలు చేసుకోవడము వంటి చర్యలు నిషేధించామన్నారు పోలీస్ ఆదేశాలను ఉల్లంఘిస్తే జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి చేయవద్దని సూచించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పోలీసుల కు ప్రజలు సహకరించాలి - సిఐ సోమయ్య




అగ్ని న్యూస్, గిద్దలూరు: ఎన్నికల ఫలితాల వేల ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ, గొడవలు లేకుండా మసులుకోవాలని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య పిలుపునిచ్చారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఫలితాల అనంతరం అల్లర్లకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ నిబంధనల ప్రకారంఊరేగింపులు, కుంకుమ చల్లుకోవడాలు,టపాసులు పేల్చడం వంటి చర్యలకు పాల్పడవద్దని హితవు పలికారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు.

# గ్రామాల్లో 144 సెక్షన్ అమలు




అగ్ని న్యూస్, త్రిపురాంతకం: వచ్చే నెల నాలుగో తేదీ ఎన్నికల ఫలితాల ప్రకటన సందర్భంగా గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు త్రిపురాంతకం ఎస్సై సాంబశివయ్య తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫలితాల అనంతరం ఇరుపార్టీల నాయకులు సంయమనంతోఉండాలని హితవు పలికారు. ర్యాలీ నిర్వహించడం, రంగులు చల్లుకోవడం, టపాసులు కాల్చడం నిషేధించామన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి వివాదాలకు తావిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో గుంపులు, గుంపులుగా ఉండవద్దని ఎటువంటి ఘర్షణలకు అవకాశం ఇవ్వద్దని ప్రజలను కోరారు.






## అయోధ్య రామయ్య ను దర్శించుకున్న ఎపి బిజెపి నేతలు



అగ్ని న్యూస్,విజయవాడ: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీకి చెందిన పలువురు బిజెపి నాయకులు వారణాసి లో పోటీచేస్తున్న నరేంద్ర మోడికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి, తపన చౌదరి, విఠల్ ప్రసాద్ హేమంత్ లు అయోధ్య నగరంలోని ప్రఖ్యాత రామాలయాన్ని సందర్శించి,రామయ్య దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక నేపథ్యమున్న రామాలయాన్ని సందర్శించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. తండ్రి మాట జవ దాటని శ్రీరాముడు విశ్వమానవాళికి ఆదర్శ ప్రాయులని వారు పేర్కొన్నారు.



## జమ్మూలో ఘోర ప్రమాదం

### - 150 అడుగుల లోయలోకి బస్సు..16 మంది మృతి

అగ్ని న్యూస్, డిల్లీ: జమ్మూలో ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి దాదాపు 150 అడుగుల లోయలో పడింది. ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందగా.. 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల కథనం ప్రకారం.. యాత్రికులతో నిండిన బస్సు యూపీలోని హత్రాస్ నుంచి జమ్మూ కాశ్మీర్‌లోని శివ్‌ఖోడికి వెళుతోంది. చోకి చోరా ప్రాంతంలోని తంగ్లీ మలుపు వద్ద ఈ ప్రమాదం జరగ్గా.. బస్సు 150 అడుగుల లోయలో పడింది. అయితే బస్సుకు ఎదురుగా ఏదైనా వాహనం వచ్చిందా లేదా మరేదైనా కారణం ఉందా అనేది ఇంకా తెలియరాలేదు. రాజౌరి జిల్లాలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానిక ప్రజల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. క్షతగాత్రులను జమ్మూలోని అఖ్నూర్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ)కి తరలించినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ప్రమాదం తర్వాత ఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. బస్సు ఒక్కసారిగా లోయలో పడటంతో ప్రయాణికులు కేకలు వేశారు. దీంతో చుట్టు పక్కల ప్రజలు గమనించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్వీట్ చేస్తూ చేశారు. " జమ్మూ సమీపంలోని అఖ్నూర్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం గురించి తెలుసుకోవడం చాలా బాధ కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.



# 2024 ఎన్నికల్లో పట్టుబడిన నగదు రూ.107.96 కోట్లు



అగ్ని న్యూస్,విజయవాడ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఈసీ ప్రత్యేక నిఘా ఉంచింది. సరిహద్దు ప్రాంతాల్లో 31 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులతో సహా మొత్తం 150 చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది.35 మొబైల్ బోర్డర్ పెట్రోలింగ్ పార్టీస్ ను అందుబాటులో ఉంచింది. వీటన్నింటితో పాటు 18 టెంపరరీ చెక్ పోస్ట్?లను కూడా ఏర్పాటు చేసింది.ఇలా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో పట్టుబడ్డ నగదు, మద్యం వివరాలను ఈసీ తాజాగా వెల్లడించింది. గత 2019లో జరిగిన ఎన్నికల్లో పట్టుబడ్డ నగదు,మద్యం,మాదక ద్రవ్యాలు, లోహాలు విలువతో పాటుగా ఈ సారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అక్రమ రవాణా గురించి పూర్తి వివరాలను వెల్లడించింది. 2019లో ఏపిలో పట్టుబడ్డ నగదు రూ.41.80 కోట్లు కాగా 2024 లో పట్టుబడ్డ నగదు రూ.107.96 కోట్లు గా తెలిపింది. మొత్తం కలిపి 7,305 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ప్రకటించింది.ఇక మద్యం విషయానికి వస్తే 2019 పట్టుబడ్డ అక్రమ మద్యం విలువ రూ.8.07 కోట్లు గా తెలిపింది.అదే 2024 లో పట్టుబడ్డ అక్రమ మద్యం విలువ రూ.58.70 కోట్లు గా చెప్పింది. ఈ సారి అదుపులోకి తీసుకున్న నిందితుల సంఖ్య గతంలో కంటే పెద్ద ఎత్తున పెరిగినట్లు తెలిపింది. మొత్తం 61,543 మంది అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది.

# పోలీస్ స్టేషన్ ను బార్ గా మార్చేసిన ఎస్ ఐ



అగ్ని న్యూస్,కాకినాడ : యూనిఫాం లో ఉన్న ఎస్ఐ పోలీసు స్టేషన్ లోనే ఏకంగా మందు కొడుతూ సిగంట్ కాలుస్తున్న వైనం సంచలనం సృష్టించింది.కాకినాడ రూరల్ తిమ్మాపురం ఎస్ఐ రవీంద్ర నిర్వాకం ఇది.ఎస్ఐ రవీంద్రకు మందు పోస్తున్న సహచర సిబ్బంది.భీమ్లా నాయక్ సినిమా తరహాలో సోషల్ మీడియా లో వైరల్ గా మారిన వీడియో.కాకినాడ రూరల్ తిమ్మాపురం ఎస్ఐ గా విధులు నిర్వహిస్తోన్న రవీంద్ర వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




*... Enter to Learn – Leave to Serve ...*

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**




Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

| INTERMEDIATE | | DEGREE COURSES | | PG COURSES |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)